



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

శనివారం 10 మే 2025 పేజీలు 8


అవనిగడ్డ టీడీపీ ఇంచార్జీ నియామకంపై..

# సాగుతున్న కసరత్తు

నియోజకవర్గ కార్యకర్తల అభీష్టం మేరకు నిర్ణయం తీసుకోకున్న పార్టీ అధినాయకత్వం

రేసులో బొబ్బ గోవర్ధన్, విక్కుర్తి శ్రీనివాస్




**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** అవనిగడ్డ నియోజక వర్గంలో తెలుగుదేశం శ్రేణుల్లో నెలకొన్న అసంతృప్తిని చల్లార్చేందుకు ఆ పార్టీ అధిష్టానం దిద్దుబాటు చర్యలు చేపట్టింది. నియోజకవర్గం నుంచి కూటమి పార్టీల్లో ఒకటైన జనసేన పార్టీ తరుపున మండలి బుద్ధప్రసాద్ ఎమ్మెల్యేగా ఉండగా వైసీపీ పై 2

# ఆనాడు సైబర్‌సిటీ.. నేడు అమరావతి



- దేశంలో రెండు ప్రధాన నగరాలను నిర్మించి, అభివృద్ధి చేసిన ఘనత సీఎం చంద్రబాబు సొంతం
- 3వ డివిజన్‌లో 9 నెలల పాలనలో రూ.9 కోట్లతో అభివృద్ధి పనులు
- నిర్మాణ పనులకు శంకుస్థాపనతో పాటుగా సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్‌లో సైబర్ సీటిని నిర్మాణం చేసి అభివృద్ధి చేసినట్లుగానే నేడు ఆంధ్ర ప్రదేశ్‌లో అమరావతిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేయనున్నారని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్పష్టం చేశారు. దేశంలో రెండు ప్రధాన నగరాలను అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికే దక్కుతుందిన్నారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని, 3వ డివిజన్‌లో శుక్రవారం పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. స్థానికులతో వారు స్వయంగా మాట్లాడి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మిగతా 2లో...



తిరునాళ్లలో జరిగిన అవకతవకలపై

# విచారణ జరిపించండి

ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాస్

ఆలయ అధికారుల తీరుపై పాలకమండలి ఫైర్

ఆలయ అధికారుల అవినీతిపై కమిషన్, విజిలెన్స్‌కు ఫిర్యాదు చేసినట్లు వెల్లడి



పెనుగంచిప్రోలు మే 9 మేజర్ న్యూస్ : శ్రీ తిరుపతమ్మ అమ్మ వారి దేవస్థానంలో అమ్మవారి కళ్యాణం సందర్భంగా చిన్న తిరుణాల పెద్ద తిరునాళ్ల, పలు అభివృద్ధి కార్యక్రమాల పేరుతో అనేక అవినీతి అక్రమాలు జరిగాయని దీనిపై దేవదాయ శాఖ కమిషనర్ కు, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గురువారం జరిగిన పాలకమండలి సమావేశంలో ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆలయ అధికారులు అమ్మవారి కళ్యాణం చిన్న పెద్ద తిరునాళ్ళు సందర్భంగా నిధులు కేటాయింపు దేవాలయంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై నిధులను ఖర్చు చేసినట్లుగా చూపించడం జరిగిందని కానీ దానిలో అనేక అవినీతి అక్రమాలు, కాసులకు కక్కుర్తి పడి కాంట్రాక్టర్లతో రూపాయి కారికంగా ఒప్పందాలు చేసుకొని నిర్మాణాలలో నాణ్యత లోపంగా అభివృద్ధి పనులు జరిగినాయి అని వారు ఆరోపించారు. మిగతా 2లో

# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



- ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి
- స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక సాధికారత దిశగా అడుగేయాలి
- ఇప్పటికే విజయ పథంలో పయనిస్తున్న వారిని ఆదర్శంగా తీసుకోవాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్టీఆర్/కృష్ణా బ్యూరో, మే 9, మేజర్ న్యూస్ : ఆర్థిక క్రమశిక్షణకు మారుపేరైన స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక సాధికారత దిశగా

మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

### తిరునాళ్లలో జరిగిన అవకతవకలపై

## విచారణ జరిపించండి

అందువలనే ఆ ఫైల్స్ పై పాలక మండల సభ్యులు సంతకాలు చేయకుండా నిలిపివేసినట్లు తెలిపారు. ఈ విధంగా ఆలయ అధికారులు చిన్న పెద్ద తిరునాళ్ల సందర్భంగా భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో విఫలం చెందడం వలన తిరుణాలలో అపశృతి జరిగిందని కనుకనే అధికారుల జమ ఖర్చుల ఫైల్స్ పై తమ ఆమోదాన్ని తిరస్కరించినట్లుగా ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు తెలిపారు. కనుక సంబంధిత దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు అమ్మవారి దేవాలయంలో జరిగిన అనేక అవినీతి అక్రమాలు పై సమగ్ర విచారణ జరిపించి ఆలయ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఇంజనీరింగ్ శాఖ వైఫల్యం వలనే అమ్మవారి పసుపు కుంకుమ నేలపాలు కావడం అలాగే భక్తులకు అమ్మవారి దర్శనం సరిగా లేకపోవడం జరిగిందని ఇలా అనేక విధాలుగా భక్తులు అమ్మవారి చిన్న పెద్ద తిరునాళ్లలో ఇబ్బందులకు గురి అయ్యారని ఆయన తెలిపారు. ఎంతో ప్రఖ్యాతి గాంచిన పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలో అవినీతి అధికారులు తీరుపై భక్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారని కనుక ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపించి అవినీతి అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

### ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే ఖచ్చితంగా పాటించాలి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఫ్రైడే డ్రై డే పురస్కరించుకొని శుక్రవారం నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర, రామకృష్ణాపురంలో మలేరియా నివారణ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటి లోపల, పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో లార్వా గుర్తింపు నిర్వహించి, వ్యాధుల సంక్రమణ పై అవగాహన కల్పించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధులకు కారకాలైన దోమల నిర్మూలనపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించే విధంగా నినాదలు చెప్తూ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ మలేరియా డెంగ్యూ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వ్యాప్తికి కారకాలైన దోమల ప్రబలకుండా వాటి వ్యాప్తిని అరికట్టాలన్నారు. మన ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కూలర్లు, ఫ్లవర్ వాజులు, పూల కుండీల్లో నీటిని తరచూ మార్చాలన్నారు. తాగి వదిలేసిన కొబ్బరి బొండాలు, పాత టైర్లు ఖాళీ డబ్బాలలో నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంటి కిటికీలు, తలుపులకు దోమతెరలు వాడడం ద్వారా దోమకాటు నుండి రక్షణ పొందవచ్చునని మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుడమేరులో పేరుకుపోయిన వ్యర్థలను మలేరియా సిబ్బంది నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తొలగింపును, డ్రోన్ ద్వారా ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేయడం ను స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ ప్రభుదాస్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, బయాలజిస్ట్ సూర్య కుమార్ నాయక్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, మలేరియా సిబ్బంది ప్రజారోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గుంటతిప్ప డ్రైన్ డీసిల్టింగ్ పనులు వేగవంతం

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా గుంటతిప్ప డ్రైన్, ఆటోనగర్, అయోధ్య నగర్ ప్రాంతాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుండెతిప్ప డ్రైన్లో జరుగుతున్న డీసిల్టింగ్ పనులను పరిశీలించి పూర్తి చేసి ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, రానున్నది వర్షాకాలము అయినందున ఎప్పటికప్పుడు డిసీల్టింగ్ పనులు పూర్తిచేసి వర్షపునీరు వెనక్కి రాకుండా కాలువలోనే ప్రవాహం అయ్యేటట్టు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి ప్రవాహానికి అడ్డుపడే ఆక్రమణలను తొలగించాలని, నగరంలో అక్రమణాలను పరిశీలించి తొలగించేలా చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. తదుపరి అయోధ్య నగర్ లో గల అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. ఆహార నాణ్యత పారిశుద్ధ్య నిర్వహణ త్రాగునీటి సరఫరా వంటి అంశాలన్నీ క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు నోడల్ ఆఫీసర్లు చర్యలు తీసుకోవాలని అధికారులని ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కే షమీ, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, సూపరిండెంట్ ఇంజనీర్ (వర్క్స్ )పి. సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ఇంచార్జ్ నియామకంపై సాగుతున్న కసరత్తు

(మొదటిపేజీ తరువాయి)

అయిదేళ్లు పోరాడిన తమకు గుర్తింపు లేకపోగా కూటమిలోని ముఖ్య నేతే తమను అవమానిస్తున్నారని టీడీపీ నేతలు ఇటీవల జరిగిన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయగా కూటమిలో లుక లుకలకు తావు లేకుండా చర్యలు చేపట్టేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అవనిగడ్డ నియోజకవర్గం మీద ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే, ఎంపీ రెండు జనసేన పార్టీ నేతలు ఉండటంతో తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని, ఎమ్మెల్యే ఎంపీ ఇరువురూ వారి పార్టీని బలోపేతం చేసుకొనే ప్రయత్నాల్లో ఉండటంతో స్థానికంగా తమకు ఎలాంటి పనులు అవడం లేదని పార్టీ నేతలు వాపోతున్నారు. పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పించేలా అధిష్టానం నియోజకవర్గానికి ఇంచార్జిని నియమించాలని వారు కోరుతున్నారు.

**రాబోయే పది రోజుల్లో ఇంచార్జ్ ప్రకటన??**

పార్టీ కార్యకర్తలు, నేతల డిమాండ్ మేరకు ఇప్పటికే ఇంచార్జ్ నియామకంపై దృష్టి పెట్టిన టీడీపీ అధిష్టానం ఈ ప్రక్రియను రాబోయే పది రోజుల్లో పూర్తి చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది.

ఇప్పటికే నియోజకవర్గానికి చెందిన పలు వురు నేతలను ఇంచార్జ్ విషయంలో పార్టీ సెంట్రల్ కార్యాలయం ఆరా తీయ గా వారు కొన్ని పేర్లు సూచించారు. పార్టీ నేతల సూచనల మేరకు పార్టీ అధిష్టా నం గడచిన రెండు రోజులుగా సదరు నేతల వివరాలను స్థానిక నియోజకవర్గ కార్యాలయం నుంచి, మండల బాధ్యుల నుంచి సేకరించినట్లు సమాచారం.

**రేసులో బొబ్బా గోవర్ధన్, విక్కుర్తి శ్రీనివాస్.**

ఇంచార్జ్ నియామకం విషయంలో నియోజకవర్గం నుంచి పారిశ్రామికవేత్త బొబ్బా గోవర్ధన్ పేరు, మరో పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్‌ల పేర్లు రేసులో ఉన్నాయి. 2012 నుంచి పార్టీ కోసం విశేషంగా కృషి చేస్తూ, 2019 నుంచి 2024 వరకు పార్టీ బాధ్యతలు భుజాన వేసుకుని పార్టీని ముందుకు నడిపించిన బొబ్బా గోవర్ధన్ 2024 ఎన్నికలకు ముందు అప్పటివరకు పార్టీ ఇంచార్జిగా ఉన్న మండలి బుద్ధప్రసాద్ జనసేనలో చేరడంతో కార్యాలయం కూడా లేక సూన్యతలో ఉన్న కార్యకర్తల్లో ఉత్సాహం నింపేలా స్వంత ఖర్చులతో కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం, సభ్యత్వ నమోదు కార్యక్రమంలో 40వేల సభ్యత్వాలు దాటించడంలో కీలక పాత్ర పోషించడం, నియోజకవర్గంలో జరిగే పార్టీ కార్యకలాపాలకు వెన్నుదన్నుగా నిలవడం, సేవా కార్యక్రమాలతో ప్రజల్లోనూ పార్టీలోనూ మంచి పేరు సాధించడం గోవర్ధన్ కు కలసి వస్తున్న అంశాలు. రాజకీయంగా ఇంత వరకు ఏ పార్టీకి చెందనప్పటికీ టీడీపీ ప్రజల్లో సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందిన పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాస్ పేరును కూడా పార్టీ అధిష్టానం సీరియస్ గా పరిశీలిస్తున్నట్లు సమాచారం. అయితే ఇప్పటి ధవరకు పార్టీ సభ్యత్వం లేకపోవడం విక్కుర్తి విషయంలో ప్రధాన లోటు అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. వైసీపీ కి చెందిన ఓ ప్రధాన నేత పేరు కూడా పార్టీ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. సదరు నేతకు సమీప బంధువు వైసీపీలో ఎమ్మెల్సీగా ఉండటం, ఆయన ఇటీవల చంద్రబాబును కలవడం ఈ ప్రచారానికి బలం చేకూరుస్తోంది.

**ఇంచార్జి నా, టూ మెన్ కమిటీ నా...**

నియోజకవర్గ పార్టీలో చోటు చేసుకుంటున్న పరిణామాలు పరిశీలిస్తే పార్టీ అధిష్టానం ఇంచార్జిని నియమిస్తుందా లేక టూ మెన్ కమిటీని నియమిస్తుందా అన్న విషయంపై నియోజకవర్గంలో జోరుగా చర్చలు సాగుతున్నాయి. పార్టీ ఎవరిని ఇంచార్జిగా నియమించినా కూటమి పార్టీలతో సమన్వయంతో నడవాల్సి ఉన్నందున ఎవరికి ఆభాధ్యతలు ఇస్తారు అన్న విషయం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది..

## ఆనాడు సైబర్‌సిటీ.. నేడు అమరావతి

(మొదటిపేజీ తరువాయి)

అనంతరం డివిజన్లోని పలు రోడ్ల నిర్మాణానికి కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన నిర్మాణ పనులను, నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాద్ మాట్లాడుతూ రాజధాని అమరావతి నగరానికి ముఖద్వారం అయిన విజయవాడ నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తమతో చెప్పారని తెలిపారు. విజయవాడ నగరం అభివృద్ధి చేయడానికి ఎన్ని వేల కోట్లు అయినా మంజూరు చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారన్నారు. నగరంలో ఏవిధమైన నిర్మాణాలు చేయాలనే విషయాలను అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించుకుని డీపీఆర్ సిద్ధం చేసుకుని వస్తే అందుకు అవసరమైన నిధులను తాను మంజూరు చేస్తానని సీఎం చెప్పారని తెలిపారు. అధికారులతో ప్రజాప్రతినిధులందరం సమావేశం అయ్యామని, అధికారులందరూ డీపీఆర్ సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారని వెల్లడించారు. త్వరలోనే డీపీఆర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళతామని చెప్పారు. అమరావతిలో ప్రస్తుతం 15 వేల మంది కార్మికులు పనులు చేస్తున్నారని, మరో రెండు నెలల వ్యవధిలో 30 వేల మంది కార్మికులు ఒకే సారి అమరావతిలో పనులు చేస్తారని చెప్పారు. 30 వేల మందితో అమరావతిలో పనులు చేయడం కూడా ఒక రికార్డు అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే అమరావతి నిర్మాణం పూర్తి అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. నదులు అనుసంధానం అని దేశంలో ఇప్పుడు మాట్లాడుకుంటున్నారని, అయితే 2014వ సంవత్సరంలోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గోదావరి నీటిని ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీపట్నం దగ్గర కృష్ణానదిలో కలిపి నదుల అనుసంధానాన్ని చేశారని ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ మూడో డివిజన్‌ను 2014వ సంవత్సరం నుంచి ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రత్యేకంగా నిధులు కేటాయించి డివిజన్‌లో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. 3వ డివిజన్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల వ్యవధిలోనే రూ.9 కోట్ల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులు చేశామని, త్వరలోనే డివిజన్‌లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మన నియోజకవర్గ పరిధిలోకి రాకపోయినా కలెక్టర్‌తో మాట్లాడి నిడమానూరు, ఎనికేపాడు, బల్లెం వారి వీధిల రహదారుల విస్తరణ, అభివృద్ధిపై చర్చించి అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కలెక్టర్, మంత్రి నారాయణ, సీఆర్‌డీఏ కమిషనర్లతో సమావేశమై రహదారుల నిర్మాణాన్ని చేస్తున్నామన్నారు. గుంటతిప్ప డ్రైయిన్ సమస్యను పరిష్కరించడానికి 2014వ సంవత్సరంలోనే పనులు చేపట్టామని, కొంత పనులు జరిగిన తర్వాత 2019 సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ఆ డ్రైయిన్ పనులను కొనసాగించలేదన్నారు. ఇప్పుడు మళ్ళీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి మళ్ళీ ఆ డ్రైయిన్ పనులను ప్రారంభిస్తామన్నారు. విజయవాడ అభివృద్ధికి ఈ డివిజన్ కేంద్ర బిందువు అవుతుందన్నారు. రానున్న కాలంలో ఈ డివిజన్‌లోని ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరిస్తామని, ఇక ఈ డివిజన్‌లో సమస్యలు లేవు అని డివిజన్ వాసులు చెప్పేలా చేస్తామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో బొప్పన భవకుమార్, తుమాటి ప్రేమ్‌నాథ్, గద్దె క్రాంతికుమార్, కార్పోరేటర్లు ముమ్మనేని ప్రసాద్, దేవినేని అపర్ణ, జాస్తి సాంబశివరావు, తాడి బాబూరావు, గద్దె రమేష్, తాడి సుబ్బారావు, నారాయణరావు, సీతారామయ్య, రాజనాల సురేష్, కృష్ణప్రసాద్, యలమంచిలి యలమందరావు, గుళ్ళపల్లి నారాయణరావు, గుత్తికొండ కృష్ణమోహన్, బండి కోమలి, కార్పోరేషన్ ఈఈ సామ్రాజ్యం, ఏఈ.దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

(మొదటిపేజీ తరువాయి)

అడుగులేస్తూ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. శుక్రవారం ఎన్‌టీఆర్ జిల్లా డీఆర్‌డీఏ, మెప్మా ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల స్వయం సహాయక సంఘాలకు చెందిన 70 మంది మహిళలు కృష్ణా జిల్లా, సూరంపల్లిలోని అసోసియేషన్ ఆఫ్ లేడీ ఆంత్రప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ఏఎల్ఈఏపీ) పారిశ్రామిక ఎస్టేట్‌ను సందర్శించారు. వీరిలో ఇప్పటికే యూనిట్లు ప్రారంభించి నడుపుతున్న వారితో పాటు భవిష్యత్తులో పరిశ్రమలను స్థాపించాలనుకునే మహిళలు ఉన్నారు. ఏఎల్ఈఏపీ చేయూతతో ప్రారంభమైన పారిశ్రామిక యూనిట్ల యజమానులతో మహిళలకు అవగాహన కల్పించారు. శ్రీకాంత్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీ శ్యామలాంబ ఫుడ్ ప్రొడక్ట్స్, శ్రీ సహస్ర ఇండస్ట్రీస్, హెచ్‌వీ ఆగ్రో టెక్, కోనా ఫుడ్స్, గ్రామీణ, రమ్య గార్మెంట్స్ తదితర యూనిట్ల యజమానులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఒక వ్యాపారాన్ని ప్రారంభించడానికి ముందస్తు సన్నద్ధత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వనరుల సమీకరణ, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలు, నైపుణ్య శిక్షణ, సాంకేతిక మద్దతు, సంప్రదాయ, అధునాతన మార్కెటింగ్ సౌకర్యాలు, ఈ-మార్కెటింగ్ తదితరాలపై స్వయం సహాయక సంఘాల మహిళలకు వివరించారు. పారిశ్రామిక యూనిట్ నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు, వాటిని ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు తదితరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ముఖ్యమంత్రి దార్శనికతతో ప్రభుత్వం ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని ముందుకు తీసుకెళ్తోందని.. స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థిక ప్రగతిని సాధించేందుకు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పారిశ్రామికవేత్తగా ఎదిగి తనతో పాటు మరో పదిమందికి ఉపాధి కల్పించాలనే దృఢ సంకల్పం, ఆలోచనకు ఆశయం తోడైతే విజయవంతంగా ముందుకెళ్లొచ్చని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాల మహిళలు ఇప్పటికే విజయవంతంగా పారిశ్రామిక యూనిట్లను నిర్వహిస్తున్న మహిళా పారిశ్రామికవేత్తలను స్ఫూర్తిగా తీసుకొని ముందడుగు వేయాలని, జీవనోపాధి రుణాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, ఏఎల్ఈఏపీ-విజయవాడ ఛైర్‌పర్సన్ కె.కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

# కారెన్స్ క్లావిస్‌కి బుకింగ్‌లు ప్రారంభం







**విజయవాడ మేజర్ న్యూస్:** కారెన్స్ పోర్ట్‌ఫోలియోకు తాజా జోడింపుగా కారెన్స్ క్లావిస్‌ను ఆవిష్కరించినట్లు ప్రముఖ మాస్ ప్రీమియం కార్ల తయారీ సంస్థ కియా ఇండియా ప్రకటించింది. దీనికి గాను శుక్రవారం అర్ధరాత్రి నుంచి బుకింగ్లు ప్రారంభం అవుతున్నట్లు కియా ఇండియా స్టేట్ విభాగ డైరెక్టర్ గ్వాంగు లీ చెప్పారు. పెద్ద, బోల్డ్, విశాలమైన 3 రో వాహనంగా ఇది రూపుదిద్దుకుందన్నారు. కారెన్స్ క్లావిస్ నేటి పెద్ద, ఆధునిక కుటుంబాల కోసం రూపొందించబడిందని, ఎం పీవీ లు, ఎస్ యూవీ ల మధ్య అంతరాన్ని తగ్గిస్తుందన్నారు. ఇది అధునాతన సాంకేతికత, భద్రత, భవిష్యత్తుకు అను గుణంగా సాగే సౌందర్యంతో సౌకర్యం, స్పేస్, బోల్డ్ డిజైన్‌ను మిళితం చేస్తుందని, క్లావిస్ అనే పేరు లాటిన్ పదబంధం క్లావిస్ ఆరుయా నుండి వచ్చిందని, కారెన్స్ క్లావిస్‌తో, కియా కొత్త తరం కుటుంబాల ఆకాంక్షలను ప్రతిబింబించే వాహనాన్ని అందిస్తోందన్నారు. లోతైన పరిశీలనలు, ఆలోచనాత్మక డిజైన్, అత్యుత్తమ ప్రపంచ సాంకేతికతను మిళితం చేస్తోందని, అరంగేట్రం నుండి కూడా కియా కారెన్స్ భారతదేశంలో ఫ్యామిలీ కార్ల విభాగాన్ని పునర్నిర్వచించిందన్నారు. కేవలం మూడేళ్లలోనే 2 లక్షలకు పైగా కుటుంబాల నమ్మకాన్ని సంపాదించిందని, భారతీయ కుటుంబాల పట్ల కియా లోతైన అవగాహనలో నుంచి వచ్చిందే కారెన్స్. స్పేస్, సౌకర్యం, భావోద్వేగ ఆకర్షణతో అందరి మనస్సులను తాకింది. కారెన్స్ క్లావిస్ అనేది కియా యొక్క ఫ్యామిలీ ఫస్ట్ కథలో సహజమైన తదుపరి అధ్యాయం అన్నారు. ఇది అభివృద్ధి చెందుతున్న జీవనశైలి, ఆకాంక్షలకు ప్రతిస్పందనగా సృష్టించబడిందని చెప్పారు.

## భూసార పరీక్షలపై శిక్షణ



**ఘంటసాల, మేజర్ న్యూస్:**ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఘంటసాల మండలం, తాడేపల్లి గ్రామంలో వ్యవసాయ కళాశాల బాపట్ల విద్యార్థులు గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమంలో భూసార పరీక్షలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సమన్వయకర్త డా డి.సుధారాణి పాల్గొని ప్రసంగిస్తూ భూసార పరీక్షల పై అవగాహన, భూసార పరీక్షలను ఏప్రిల్ మే నెలలో తప్పనిసరిగా రెండు నుండి మూడు సంవత్సరాలకు ఒకసారి భూసార పరీక్షలను చేయించుకోవాలన్నారు భూమిలో పోషణ సామర్థ్యం ఎంత మోతాదులో ఉంది ఇంకా ఆమ్ల, షార గుణాలు ఎంత మోతాదులో ఉంది తెలుసుకోవచ్చు అన్నారు ఈ భూసార పరీక్షల వల్ల సిఫారసు మేరకు ఎంత మోతాదులో ఎరువులు వాడుకోవాలి, భూసార పరీక్షలను ప్రతి రైతు చేయించుకోవాలన్నారు. డా ఎం.వెంకటలక్ష్మి మాట్లాడుతూ భూసార పరీక్షల తో రైతులకు ఎరువు పై పెట్టే ఖర్చు తగ్గుతుందన్నారు మట్టి నమూనా సేకరించే విధానం క్షుణ్ణంగా తెలిపారు. మట్టి నమూనా సేకరణ పై నైపుణ్య ప్రదర్శన చేయడం జరిగింది. టిడిపి సీనియర్ నాయకులు సుభాష్ చంద్రబోస్, యార్లగడ్డ వీరభద్ర రావు, పెదపూడి శివ నారాయణ, మైనేని మధుసూదన్ రావు రైతులు పాల్గొన్నారు.



## 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలి

**గన్నవరం, మే 9, మేజర్ న్యూస్ :** కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేబర్ కోడ్లను వ్యతిరేకించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదీన జరిగే సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కళ్లం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సంఘ కార్యాలయంలో ప్రజా సంఘాల సమావేశం జరిగింది. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల కార్మికులకు జరుగుతున్న అన్యాయాలను తెలిపారు. పోరాటం చేస్తేనే సమస్యలు పరిష్కారం అవుతాయని చెప్పారు. సమ్మెలో అన్ని ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొవాలని కోరారు. సూరగాని సాంబశివరావు, కళ్ళం రాంబాబు, మల్లంపల్లి లలిత కుమారి, రమణ, మరియదాసు పాల్గొన్నారు.

## అవనిగడ్డలో విద్యుత్ అంతరాయం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** శనివారం అనగా 10వ తేదీ అవనిగడ్డ మండలం కోడూరు రోడ్డులోని సబ్ స్టేషన్ మంత్లీ మెయింటినెన్స్ కారణంగా పాత సబ్ స్టేషన్ పరిధిలోని అవనిగడ్డ గ్రామంలో 1వ వార్డు పూర్తిగా 2,3 వ వార్డులలో కొంతమేరకు, పులిగడ్డ, మోదుమూడి, అశ్వరావు పాలెం, రామచంద్రపురం, వలందపాలెం, సరదాకోడు, మాచవరంలోని కొంతమేరకు మేడిలంక, దక్షిణ చిరువోల లంక, అయ్యవారిపాలెం, ఒడుగువారిపాలెం గ్రామములకు ఉదయం 07:00 గంటల నుంచి 11:00 గంట వరకు విద్యుత్ అంతరాయము కలుగుతుంది కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని విద్యుత్ ఎఇ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆర్ఎంపి పిఎంపి వైద్యులకు మంచి రోజులు రానున్నాయి

## పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**గూడూరు మేజర్ న్యూస్ :** ఆర్ఎంపి పిఎంపి వైద్యులకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రానున్న రోజుల్లో మంచి జరుగుతుందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. బేసిక్ హెల్త్ మెడికల్ ప్రొవైడర్స్ అసోసియేషన్ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి లంక దాసరి ప్రసాదరావు సారథ్యంలో గూడూరులో జరిగిన ప్రజాపదం కార్యక్రమంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇచ్చారు. ఆ సందర్భాన్ని పురస్కరించుకుని పై విధంగా అన్నారు. ఇటీవల శ్రీశైలం వద్ద జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్రంలో ఉన్న మూడు ఫెడరేషన్ల సుమారు 70 సంఘాలకు సంబంధించిన నాయకులు పాల్గొనగా, ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు తొండెపు దశరథ జనార్ధన్ విచ్చేశారు. మూడు ఫెడరేషన్ నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సర్పంచ్, మండల, ప్రజా పరిషత్ నాయకులకు, శాసనసభ్యులకు విరివిగా వినతి పత్రాలు అందజేయాలని కోరారు. తద్వారా సమస్యను రాష్ట్ర ఆరోగ్యశాఖ మాత్యులకు, గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానన్నారు.ఇదే విషయాన్ని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కు వివరించగా ఆర్ఎంపి పిఎంపి వైద్యులకు తాను బాసటగా ఉంటానని త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిహెచ్ఎంపిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు నందూరు ఉమాశంకర్, కోలా వెంకటేశ్వర రావు, ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు సాగిరాజు ఉదయభాస్కరరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గుడే నాగ చంద్రశేఖర్, బిహెచ్ఎంపిపి నాయకులు పడవల మోహన్ త్రినాథ్, అబ్దుల్ మతిన్ గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు భీమవరపు వెంకట సుబ్బారావు పలువురు గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.






## గెలాక్సీ ఎఫ్56ను విడుదల చేసిన సామ్‌సంగ్

**విజయవాడ మేజర్ న్యూస్:** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, తమ ఎఫ్ సిరీస్ పోర్ట్‌ఫోలియోలో అత్యంత సన్నని స్మార్ట్‌ఫోన్ గెలాక్సీ ఎఫ్56 5జిని విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈ స్మార్ట్‌ఫోన్ కేవలం 7.2 ఎంఎం మందం, ఫ్లాగ్‌షిప్ గ్రేడ్ కెమెరా, ఆరు తరాల ఆండ్రాయిడ్ అప్‌గ్రేడ్ సైకిల్, ముందు, వెనుక రెండింటిలోనూ గొరిల్లా గ్లాస్ విక్టస్ ప్లస్ రక్షణ, అధునాతన ఏఐ ఎడిటింగ్ సాధనాలు వంటి అనేక విభాగపు అత్యున్నత ఫీచర్లతో ప్రత్యేకంగా నిలుస్తుంది.

## కెనరా రోబెకో నుంచి మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ విడుదల

**విజయవాడ మేజర్ న్యూస్:** భారతదేశంలోని రెండవ ప్రాచీన ఆస్తి నిర్వాహకుడైన కెనరా రోబెకో మ్యూచువల్ ఫండ్, మార్కెట్లు బాగా పనిచేస్తున్నప్పుడు ఆల్ఫాను ఉత్పత్తి చేయడం, మార్కెట్ ఒడిదుడుకులు ఉన్న కాలాల్లో నష్టభయాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్న ఓపెన్-ఎండ్ హైబ్రిడ్ ఫండ్ అయిన కెనరా రోబెకో మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్‌ను విడుదల చేసినట్లు వెల్లడించింది. ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత సాధనాలు, రుణం, మనీ మార్కెట్ సాధనాలు, గోల్డ్ ఇటిఎఫ్‌లు, సిల్వర్ ఇటిఎఫ్‌లలో పెట్టుబడి పెట్టే ఓపెన్–ఎండ్ పథకం, ఈ ఫండ్.. యాక్టివ్ మల్టీ అసెట్ కేటాయింపు వ్యూహం మార్కెట్ పరిస్థితులను అధిగమించటం లక్ష్యంగా పెట్టుకుంది. మారుతున్న ఆర్థిక కారకాలకు ప్రతిస్పందనగా ఆస్తి తరగతుల కాలానుగుణ ఆప్టిమైజేషన్, సంపాదన ఊపందుకోవడం, మార్కెట్ వాల్యుయేషన్, ఈక్విటీ రిస్క్ ప్రీమియం, పోర్ట్‌ఫోలియో అలైన్‌మెంట్‌ను సులభతరం చేయడంపై ఈ ఫండ్ దృష్టి పెడుతుంది. కొత్త ఫండ్ ఆఫర్ ఈ నెల 9న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడి 23న ముగుస్తుంది.

## వి.పి ఎస్. పబ్లిక్ స్కూల్‌లో నషా ముక్త్ భారత్




**విజయవాడ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ఆదేశం మేరకు 8(ఏ) ఎయిర్ ఎన్.సి.సి. – ఎస్. క్యూ. ఎన్ ను మొగల్రాజపురం లోని వి.పి ఎస్. పబ్లిక్ స్కూల్ లో శుక్రవారం నషా ముక్త్ భారత్ నిర్వహించారు. మాదక ద్రవ్యాలు వద్దు –జీవితం ముఖ్యం అనే నినాదం తో స్కూల్ ఎన్. సి. సి. కెడేట్స్ తో ఆఫీసర్ జి. రవి ఈ కార్యక్రమాన్ని చేసారు. ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య, వైస్ ప్రిన్సిపల్ రోజ్ మేరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ దేశాన్ని ముందుకు నడిపించవలసిన పౌరులు మాదక ద్రవ్యాలకు బానిసలు కాకూడదని, క్షణికానందం కోసం తమ జీవితాన్ని నాశనం చేసుకోకూడదని యువతకు తెలిపారు.

## కలెక్టర్ డీకే బాలాజీని మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్.కుమిదిని సింగ్



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శుక్రవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ మీటింగ్ హాల్‌లో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా సమగ్రశిక్ష నూతన అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆర్.కుమిదిని సింగ్ ఇటీవల రాష్ట్రంలో జరిగిన డిప్యూటీ కలెక్టర్ల బదిలీల్లో పల్నాడు జిల్లా నుంచి జిల్లాకు బదిలీపై వచ్చిన కుమిదిని సింగ్

## జాస్తి పార్థివదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కుమార్



**పామర్రు మే 9 మేజర్ న్యూస్:** గన్నవరం నియోజకవర్గ పరిధిలోని మర్లపాలెం గ్రామంలో జాస్తి సత్య నారాయణ మరణించగా ఆయన పార్థీవ దేహానికి పామర్రు శాసన సభ్యులు వర్ల కుమార్ రాజా పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు.

# గౌతమ బుద్ధుని సూక్తులు ఈ దేశానికి శిరోధార్యం



**ఘంటసాల, మేజర్ న్యూస్:** దేశ విదేశాలకు జ్ఞాన బిక్ష పెట్టిన ప్రాచీన బౌద్ధ క్షేత్రం ఘంటసాలలో ఈ నెల 12వ తేదీ బుద్ధ జయంతి మహోత్సవం రాష్ట్ర ప్రభుత్వ సృజనాత్మకత - సంస్కృతి సమితి భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు స్థానిక శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ తెలి పారు. శుక్రవారం ఘంటసాలలో శయన బుద్ధ ప్రాజెక్టును ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, భాషా సాంస్కృ తిక శాఖ డైరెక్టర్ రేగుళ్ల మల్లికార్జునరావు సంద ర్శించారు. అనంతరం బుద్ధ జయంతి ఏర్పా ట్లపై మీడియాతో మా ట్లాడుతూ బౌద్ధుల కాలంలో మహా విద్యా సంస్థగా విలసిల్లిన మహా చైత్యంలో లభించిన ప్రాచీన బౌద్ధ విగ్రహాలు పారిస్, చెన్నై, ఘంట సాల మ్యూజియంలలో ఉన్నాయన్నారు. ప్రపం చంలో ప్రతి బౌద్ధ భిక్షువు తప్పనిసరిగా సందర్శిం చాలని భావించే ఘంటసాల బౌద్ధ క్షేత్రంలో ఈ నెల 12వ తేదీ బుద్ధ జయంతి మహోత్సవం నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బుద్ధ జయంతి వేడుకలకు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జడ్పీ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ, ఎమ్మెల్సీలు విచ్చేయనున్నట్లు తెలిపారు. బుద్ధ జయంతి వేడుకల సందర్భంగా సోమవారం ఘంటసాల శయన బుద్ధ ప్రాజెక్టు ఆవరణలో బౌద్ధ సాహితీ - చారిత్రక సదస్సు, గౌతమ బుద్ధ నృత్య రూపకం, బుద్ధ చరిత్రపై ప్రత్యేక ఆర్ట్స్ క్యాంపు, కళా బృందాలు, కళాకారులచే ప్రత్యేక ర్యాలీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, డీసీ చైర్మన్ అయినంపూడి భాను ప్రకాష్ పాల్గొన్నారు.

# దేవాలయాల పునః నిర్మాణ పనులకు శంకుస్థాపన

### సి జి ఎఫ్ గ్రాంట్ నుంచి 70 లక్షల రూపాయల నిధులు మంజూరు

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**చందర్లపాడు, మే 9, మేజర్ న్యూస్:** మండలం లోని గుడిమెట్ల గ్రామములో శుక్రవారం నాడు కూటమి నేతలతో కలిసి శ్రీ నీలగిరి అంకమ్మ తల్లి, గంగమ్మ తల్లి, పాతపాటి అంకమ్మ తల్లి, కాటమరాజు దేవాలయాల పునః నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ.. ఈ దేవాలయాలకు ఎన్నో ఏళ్ళ పురాతన చరిత్ర కలదని 200 ఏళ్ళ నాడు ఈ దేవాలయాలు నిర్మాణం చేయడం జరిగినదని గ్రామములో ఎటువంటి కార్యక్రమము తలపెట్టిన ముందుగా గ్రామదేవతలు అయిన శ్రీ నీలగిరి అంకమ్మ తల్లి, గంగమ్మ తల్లి, పాతపాటి అంకమ్మ తల్లికి మొక్కులు తీర్చుకుంటారని, ప్రతి ఏటా అమ్మవారికి గ్రామస్థులు శ్రావణ మాసంలో తిరునాళ్ళు అంగరంగవైభవంగా నిర్వహిస్తారని వారు కోరిన కోరికలు నెరవేరిన వారు మొక్కులు తీర్చుకుంటారని గ్రామ దేవతలు నిత్యం గ్రామాన్ని కాపాడుతూ గ్రామములో ఎటువంటి అరిష్టాలు లేకున్నా గ్రామాన్ని కావిలి కాస్తారని అటువంటి గొప్ప చరిత్ర కలిగిన శ్రీ నీలగిరి అంకమ్మ తల్లి,



గంగమ్మ తల్లి, పాతపాటి అంకమ్మ తల్లి, కాటమరాజు దేవాలయాల పునః నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమములో పాల్గొనడం చాలా సంతోషం అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు కేటాయించండి

**పెడన, మేజర్ న్యూస్ :** హిందూ స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు కేటాయించాలని గతంలో పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలసౌరి, స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ని గతంలో కోరమని దీనిపై ఎంతవరకు పురోగతికి వచ్చిందో అని ఆ స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ పెద్దలతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించామని బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు తెలిపారు. ఈ మేరకు స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ పెద్దలతో కలిసి స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేతో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ పట్టణంలో ఉన్న హిందూ శ్మశాన వాటిక అభివృద్ధి కోసం సుమారు రూ 5 కోట్లు అంచనాలు రూపొందించి వినతి పత్రంలో అందించటం జరిగిందని చెప్పారు. దానిపై నిధుల పురోగతి ఎంతవరకు వచ్చిందో తెలుసుకునేందుకు స్థానిక ఎమ్మెల్యేతో సమీక్ష సమావేశం నిర్వహించామని పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ హిందూ శ్మశాన వాటిక అభివృద్ధి కోసం త్వరలో నిధులు సాధన కోసం ఎంపీ తో కలిసి సాధిస్తామని కమిటీ వారికి హామీ ఇచ్చారు. ఈ సమీక్షలో కట్టా హేమసుందరమూర్తి, ఊటుకూరి ప్రకాశరావు, బళ్ల ప్రసాద్,బొడ్డు దీక్షనాందుడు,చందన నారాయణరావు,వాసా సాంబశివరావు,తమ్మా భీమయ్య,యక్కల బసవా,పృథ్వీ వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## కుట్టు మిషన్లలో కోట్లు కొల్ల గొట్టిన కూటమి ప్రభుత్వం

జగ్గయ్యపేట: మే 9 మేజర్ న్యూస్: మాజీముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారము నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు సూచన మేరకు శుక్రవారం జిల్లా బీసీ సెల్అధ్యక్షుడు మార్త శ్రీనివాసరావు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు జవాజి నరసింహారావు, ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం లో వినతిపత్రం ఇవ్వడము జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో లక్ష మంది బీసీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ, ట్రైనింగ్ నిమిత్తము 230 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగినది అంటే ఒక్కొక్కరికి 23 వేల రూపాయలు చొప్పున కానీ, వాస్తవంగా ఒక్కో కుట్టు మిషన్ 4300, శిక్షణ,ఇప్పించినందుకు నైపుణ్యానికి 3000 రూపాయలు అంటే ఒక్కొక్కరికి 7300 రూపాయలు మాత్రమే ఖర్చు అవుతుంది ఈ విధంగా కూటమి ప్రభుత్వంలో వారి యొక్క సొంత కాంట్రాక్టర్లను ఏర్పాటు చేసుకొని. ఒక్కొక్క అభ్యర్థి పేరుతో 15,700 దొడ్డిదారిలో కూటమి ప్రభుత్వం వారి యొక్క కాంట్రాక్టులు నాయకులు లబ్ధి పొందుతున్నారని మొత్తం 157 కోట్ల బీసీల యొక్క మహిళల కుట్టు మిషన్ల పంపిణీ పేరుతో దోపిడీ జరుగుతున్నదని, దీనిని పరిశీలించి విచారణ జరిపి బీసీ మహిళల సొమ్ము స్వాహా కాకుండా కాపాడాలని ఈ రోజు జగ్గయ్యపేట మండల రెవెన్యూ ఆఫీసర్ వారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫిజ్ జున్నీసా- పఠాన్ ఫిరోజ్ ఖాన్, పట్టణ యువజన ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాల్యవివాహాలతో పలు అనర్థాలు

**పమిడిముక్కల మే 9 మేజర్ న్యూస్ :** చిన్నతనంలో వివాహాలు చేసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు ఎదుర్కొనే పరిస్థితి వస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉష పేర్కొన్నారు. మండల పరిధిలోని పమిడిముక్కల -2 అంగన్వాడీ కేంద్రం ఆవరణలో వేసవి క్యాంపులో భాగంగా కిషోర బాలికలకు అవగాహనా సద స్సును నిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ యుక్త వయసు రాకుండా వివాహాలు చేసుకోవడం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. అంతేకాక సరైన అవగాహన లేక కుటుంబపరమైన సమస్య లను కూడా ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలను వివరించే వీడియోలను కూడా ప్రద ర్శించి కిశోర బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్రవంతి, అంగన్ వాడి కార్యకర్తలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులకు చిరు సత్కారం

### సత్కరించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన, మేజర్ న్యూస్:** ప్రైవేట్ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు రాణించడం పదవ తరగతి విద్యార్థుల విజయకేతనం చాలా ఆనందదాయకమని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు గూడూరు మండలంలో వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినే విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 85.5 శాతం ఉత్తీర్ణత సాధించిన జెడ్ పి హెచ్ స్కూల్ కప్పలదొడ్డి నుండి వి. నాగ శివ గణేష్(586), 70.54శాతం ఉత్తీర్ణత సాధించిన జెడ్ పి హెచ్ ఎస్, మల్లవోలు నుండి ఏ. దివ్య ప్రియా (583), 71.82 శాతం ఉత్తీర్ణత సాధించిన జడ్పీహెచ్ఎస్, గూడూరు నుండి సిహెచ్.తపస్వి (579) సాధించారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పించిన వసతులను సద్వినియోగం చేసుకొని పేద, మధ్యతరగతి విద్యార్థులు అధిక మార్కులు సాధించి ప్రభుత్వ పాఠశాలకు మంచి పేరుని తీసుకొచ్చారని వారందరినీ ఘనంగా సత్కరించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆశీర్వదించామన్నారు. వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## స్వయం ఉపాధి పై మహిళలకు శిక్షణ



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఆచార్య ఎన్. జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం, ఘంటసాలలో మహిళా సమాఖ్య ఆవరణలో వెలుగు ఆఫీస్‌లో పెరటి తోటల పెంపకం పై మహిళలకు శిక్షణా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సమన్వయకర్త డా. డి. సుధారాణి పాల్గొని ప్రసంగిస్తూ మహిళలకు స్వయం ఉపాధి కలిగించే నైపుణ్య శిక్షణ పై పూర్తి అవగాహన, మహిళలు స్వయం సమృద్ధి ఎలా సాధించాలో క్షుణ్ణంగా వివరించారు. గృహ విజ్ఞాన శాస్త్రవేత్త జి కృష్ణవేణి మాట్లాడుతూ పెరటి తోటల పెంపకం, మహిళలు తీసుకోవలసిన పోషకాహారం, సమతుల్య ఆహారం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. శాస్త్రవేత్త డా. వి మంజు వాణి, ఏపిఎం టి. శ్రీనివాస్, మహిళలు పాల్గొన్నారు.

# జీవనోపాదుల ప్రణాళికను సమర్ధవంతంగా అమలు చేయాలి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో జీవనోపాదుల కార్యాచరణ ప్రణాళికను సమన్వయంతో సమర్ధవంతంగా అమలుచేసి ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్తను తయారు చేసేందుకు కృషి చేయాలని, వచ్చే జూన్ నెల మొదటి వారంలో కొత్త రుణాలతో పెద్ద ఎత్తున యూనిట్లు నెలకొల్పుటకు సంసిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జీవనోపాదుల కార్యాచరణ ప్రణాళిక పై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఏ ఆధ్వర్యంలో జీవనోపాదులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఏర్పాటు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి ఇంటిలోనూ ఒకరిని వ్యాపారవేత్తగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇందులో భాగంగా డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో తయారుచేసిన జీవనోపాదుల కార్యాచరణ ప్రణాళికను సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. ఆ ప్రణాళిక ప్రకారం జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో నియోజకవర్గానికి ఒక గ్రామం చొప్పున ప్రధానంగా 7 గ్రామాలను ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా నూటికి నూరు శాతం పూర్తిస్థాయిలో జీవనోపాదులు కల్పించి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాల్సి ఉందన్నారు. అవనిగడ్డ నియోజకవర్గంలో చల్లపల్లి మండలం నూకల వారి పాలెం గ్రామాన్ని, గన్నవరంలో ఉంగుటూరు మండలం వెన్నుతల గ్రామాన్ని, గుడివాడలో నందివాడ మం డలం తుమ్మలపల్లి గ్రామాన్ని, మచిలీపట్నం మచిలీపట్నం మండలంలోని గార్లదిబ్బ గ్రామాన్ని,పామర్రులోని పమిడిము క్కల మండలం ముల్లపూడి గ్రామాన్ని, పెడనలో బంటుమిల్లి మండలం పెద్ద తుమ్మిడి గ్రామాన్ని, పెనమలూరులో పెనమ లూరు మండలం గంగూరు గ్రామాన్ని పైలట్( ప్రయోగాత్మక) గ్రామాలుగా ఎంపిక చేసామన్నారు. వ్యాపార వేత్తలు అనే అంశాన్ని రెండు రకాలుగా తీసు కోవాలని అందులో మొదటి రకంలో ఇదివరకే కిరాణా, టైలరింగ్ తదితర వ్యాపారాలు చేస్తూ ఉన్న వారికి మరికొంత మార్కెటింగ్ నైపుణ్యాలలో శిక్షణ, చేయూతనిచ్చి మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించి మరింత పటిష్టంగా వ్యాపారం చేసుకునేలా ప్రోత్సహించాల్సి ఉందన్నారు. కొత్తవారికి ఎవరికి ఏ వ్యవసాయ, వ్యవసాయేతర రంగంలో ఆసక్తి ఉందో ఇప్పటికే తెలుసుకోవడం జరిగిందని, దానిని అనుసరించి ఎస్ హెచ్ జిల అంతర్గత రుణ సహాయం, ఉన్నతి, శ్రీనిధి, బ్యాంకు లింకేజీ,పీఎంఈజీపి, పిఎం ఎఫ్ ఎం ఈ, పీఎం ముద్ర యోజన, అన్నపూర్ణ, స్టాండప్ ఇండియా తదితర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వారికి అనుసంధానం చేస్తూ బ్యాంకుల ద్వారా రుణ సహాయం అందించి అందుకు సంబంధించిన వ్యాపార యూనిట్లు నెలకొల్పేందుకు కృషి చేయాలన్నారు. వచ్చే జూన్ మొదటి వారంలో పెద్ద ఎత్తున కొత్తగా వ్యాపార యూనిట్లు నెలకొల్పేందుకు సంసిద్ధం కావాలన్నారు. ప్రయోగాత్మకంగా ఎంపిక చేసిన గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాక మిగిలినగ్రామాల ప్రజలు కూడా అదేవిధంగా వ్యాపారవేత్తలు కావడానికి ముందడుగు వేస్తారన్నారు. బ్యాంకు రుణాలు ఇవ్వడం ముఖ్యం కాదని, లబ్ధిదారులు తప్పనిసరిగా సంబంధిత యూనిట్లను నెలకొల్పి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వీలైనన్ని ఎక్కువ యూనిట్లు నెలకొల్పేందుకు ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి హరిహర నాథ్, జిల్లా పశుసంవర్ధక అధికారి చిన్న నరసింహులు, జిల్లా పరిశ్రమల కేంద్రం జిఎం వెంకట్రావు, వ్యవసాయ అధికారి మనోహర్, మత్స్యశాఖ అధికారి నాగరాజా, బీసీ కార్పొరేషన్ ఈడీ శంకర్రావు, ఏపీఎంఐపి పిడి విజయలక్ష్మి, పర్యాటక అధికారి రామ లక్ష్మణ్, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి, ఏపీ సి ఎఫ్ ఎస్ బృంద నాయకురాలు అనూష, డి ఆర్ డి ఏ డి పి ఎం రవిబాబు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.





## తల్లి లేని లోటు తీర్చలేనిది...

### రషీదా సేవ కార్యక్రమాలకు అండగా ఉంటాం...



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రషీదా బేగం షేక్ కువైట్‌లో మినిస్ట్రీ ఆఫ్ ఇంటీరియర్ పబ్లిక్ రిలేషన్ లో ఉద్యోగం చేస్తున్నారు. దగా పడిన మహిళలకు, పేద మహిళలకు, ఎటువంటి ఆదాయం లేని మహిళలకు తనకు చేతనైనంత సహాయం చేయాలన్న తలంపుతో ఒక గొప్ప సదుద్దేశంతో ఉమెన్స్ త్రైవ్ ఏపీ ఆర్గనైజేషన్, రూట్ అండ్ రైస్ సంస్థల వ్యవస్థాపకురాలు, అధ్యక్షులు ఏడుగురు మహిళ డైరెక్టర్లతో ప్రారంభించిన ఆర్గనైజేషన్. ప్రారంభించిన అతి తక్కువ కాలంలోనే ఐదు లక్షల మంది సభ్యులుగా చేరారు. ప్రతిరోజు జూమ్‌లో మహిళా చేయూతకు పలువృత్తులపై అవగాహన కల్పిస్తూ తగిన సహాయం చేస్తూ వస్తున్నారు. 15 రోజుల క్రితమే ఇండియాకు వచ్చి స్వస్థలమైన చిత్తూరు జిల్లా గూడూరుకు వచ్చారు. 15రోజుల పాటు ఆర్గనైజేషన్లో ఉన్న పలువురు సభ్యులను స్వయంగా కలుసుకొని సహాయం చేసి కువైట్ వెళ్లిపోయారు. దురదృష్టం కువైట్ కి వెళ్ళిన నెలలోపులోనే రషీదా మాతృమూర్తి మగ్బుల్ జాక్ (75) హార్ట్ ఎటాక్ తో రెండు రోజుల క్రితం మృతి చెందినట్లు ఫోన్ రావడంతో తన ఇద్దరు కుమారులతో గూడూరు వచ్చారు. ప్రాణంలో ప్రాణంగా చూసుకుంటున్న తల్లి మరణంతో తలడిల్లిన రషీదా జీవితంలో సర్వం కోల్పోయినట్లు. జీవచ్ఛవంలా బ్రతకాలేమోనంత దిగులు.. తన ఉన్నతికి, తన ఈ స్థితిలో స్థిరపడడానికి కారణమైనతల్లి మృతి తీరని లోటు. అందుకే అంత దుఃఖం! రషీదా తల్లి మృతి చెందిందని తెలుసుకున్న డైరెక్టర్లు, సభ్యులు, అధికారులు, షితులు, రషీదా తల్లి మగ్బుల్ జాక్ పార్ధివ దేహాన్ని కడసారి చూసి శ్రద్ధాంజలి ఘటించారు. కన్ను తెరిస్తే జననం. కన్నుమూస్తే మరణం. ఈ మధ్య ఉన్నదే జీవితం. నిరాశ్రయు లైన మహిళలకు అండగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న రషీ దాకు తాము అన్నివిధాల అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేయడం ఒక అపూర్వం.

## సమ్మె నోటీసు అందజేత

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సివిల్ సప్లై హమాలీలకు తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని సిఐటియు నగర కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం డిమాండ్ చేశారు. శుక్రవారం సివిల్ సప్లై అధికారులకు సమ్మె నోటీసు అందజేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న చేపట్టనున్న దేశ వ్యాప్త సమ్మెలో సివిల్ సప్లై హమాలీలు పాల్గొంటామని, విధులకు హాజరుకామని ఈ సందర్భంగా తెలియజేశారు. హమాలీలకు ఈఎస్ఐ తదితర వైద్య సేవలు పొందడానికి అవరోధంగా ఉన్న కోర్టు కేసులను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకుని సంక్షేమ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని సమ్మె నోటీసులో పేర్కొన్నారు. ప్రైవేట్ గిడ్డంగులను ప్రోత్సహించకుండా ప్రభుత్వము ఆధ్వర్యంలోనే గోదాముల నిర్మాణం,



నిర్వహణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. సిఐటియు మండల కార్యదర్శి చిరువోలు జయరావు హమాలి ముఠా కార్మికులు పాల్గొన్నారు

# నూరు శాతం సౌర శక్తి గ్రామాలుగా తీర్చిదిద్దాలి

### ఎంపిక చేసిన గ్రామాలలో పీఎం సూర్య ఘర్ మేళాను విజయవంతంగా నిర్వహించాలి : కలెక్టర్ బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలను నూరు శాతం సౌర శక్తి గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ఆయన నగరంలోని వారి క్యాంపు కార్యాలయం నుండి పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథక పురోగతిపై మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, బ్యాంకర్లు తదితర అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గృహాలపై సౌర శక్తి ఫలకాల ఏర్పాటుతో సొంతంగా వినియోగదారులే విద్యుత్ను ఉత్పత్తి చేసుకోవచ్చని, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ పొందడమేకాక, బిల్లుల భారాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. దీనికి వివిధ బ్యాంకులు ఋణ




సౌకర్యం కల్పిస్తున్నాయని తెలిపారు. ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ, విద్యుత్ శాఖ అధికారులతో పాటు మండల ప్రత్యేక అధికారులు గ్రామాలలోని ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో సౌర శక్తి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దే క్రమంలో ఎంచుకున్న గ్రామాలలో రేపు శనివారం 8 మండలాల్లోని ఆయా గ్రామాలలో పీ ఎం సూర్య ఘర్ మేళాను విజయవంతంగా నిర్వహించాలని ఆయన అధికారులకు సూచించారు. మచిలీపట్నం మండలంలో చిన్నాపురం గ్రామం, కోడూరు మండలంలో ఆర్ వీ పల్లి, పెడన మండలంలో నందమూరు, ఉంగుటూరు మండలంలో ఆత్కూరు, బాపులపాడు మండలంలో వేలేరు, పెదపారుపూడి మండలంలో వెంట్రప్రగడ, కంకిపాడు మండలంలో కే ఎస్ ఎన్ పాలెం, చల్లపల్లి మండలంలోని యార్లగడ్డ గ్రామంలో ఆయా గ్రామపంచాయతీ కార్యాలయం లేదా పాఠశాల ఆవరణలో గుర్తించిన లబ్ధిదారులకు అక్కడికక్కడే రుణాలను మంజూరు చేయడంతో పాటు సౌరశక్తి సామాగ్రిని అందించి తక్షణమే వారి గృహాలపై సౌరశక్తి ఫలకాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

గృహాలపై సోలార్ రూఫ్ టాప్ లను ఏర్పాటు చేసుకున్న అనంతరం సౌర విద్యుత్ ద్వారా పొందిన లబ్ధిని, అదేవిధంగా అదనంగా విద్యుత్ ఉత్పత్తి చేసి ఉంటే పొందిన లాభాన్ని సంబంధిత బిల్లులను లబ్ధిదారులు తమ ఫోన్లలో స్టేటస్లుగా పెట్టుకునే విధంగా ప్రోత్సహించాలని, తద్వారా అది గమనించిన ఇతరులకు ఆదర్శంగా ఉంటుందని కలెక్టర్ సూచించారు. ఈ గూగుల్ మీట్లో డిఆర్ఓ కే చంద్రశేఖర రావు, విద్యుత్ శాఖ ఎస్ఈ సత్యానంద, జెడ్పి సీఈవో కన్నమనాయుడు, డిప్యూటీ సీఈఓ ఆనంద్ కుమార్, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, బ్యాంకర్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అలరించిన దివిసీమ చిన్నారి సరయు నృత్యం



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** హైదరాబాద్ రవీంద్రభారతిలో బుధవారం ఉదయం 12గంటల పాటు భారత కళోత్సవం-2025 కార్యక్రమం నిర్వహించారు. ఈ క్లాసిక్ నృత్య ప్రదర్శనలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వివిధ ప్రాంతాల నుంచి 12 బృందాలు నృత్య రీతులు ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో దివిసీమ కు చెందిన జర్నలిస్టు సింహాద్రి కృష్ణప్రసాద్ మనమరాలు చిన్నారి మలిశెట్టి సరయు(4వ తరగతి) పుష్పాంజలి నృత్య ప్రదర్శనతో అరంగ్రేటం చేసింది. మరో ఇద్దరు చిన్నారులు మాన్వీ, శ్రేష్ఠ తో కలసి సరయు చేసిన భరత నాట్యం మొదటి ప్రదర్శనలోనే ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రదర్శన అనంతరం నిర్వాహకులు చిన్నారికి సరస్వతీ దేవి మెమెంటో, సర్టిఫికెట్ ప్రదానం చేసి అభినందించారు. సరయు తల్లిదండ్రులు ఉద్యోగ రీత్యా హైదరాబాద్ ప్రగతి నగర్ నివసిస్తున్నారు. అదే ప్రగతి నగర్ లోని నృత్త నాట్యాలయ లో గురువు చైతన్య కంబాల శిక్షణలో స్వల్ప కాలంలోనే నృత్య రీతులు నేర్చుకున్న సరయు తొలి ప్రయత్నంలోనే సుప్రసిద్ధమైన రవీంద్ర భారతి కళావేదిక పై ప్రదర్శన ఇవ్వడం ఎంతో అనిర్వచనీయమైన అనుభూతి కలిగించిందని సరయు తల్లిదండ్రులు మలిశెట్టి వాసు, విజేత ఈ సందర్భంగా పేర్కొన్నారు. త్వరిత సమయంలో మంచి శిక్షణ ఇచ్చి ఆరంగ్రేటం చేయించిన గురువు చైతన్యను, భరతకళోత్సవం 2025లో అవకాశం కల్పించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నిత్య అన్నదానానికి రూ.10,116 లు విరాళము



**పెనుగంచిప్రోలు,మే 9, మేజర్ న్యూస్ :** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కి గంట సుబ్బారావు, పద్మావతి దంపతులు ఆలపాడు గ్రామం చుండూరు మండలం బాపట్ల జిల్లా వాస్తవ్యులు అన్నదాన పథకమునకు 10, 116 రూపాయలు నిత్య అన్నదాన మనకు విరాళంగా ఇచ్చి నారు. దాతలకు అమ్మవారి శేష వస్త్రములు,ప్రసాదములు అందజేసి పూజలు జరిపినారని ఆలయ కార్యనిర్వాహణాధికారి వారు తెలిపారు.

## ఉచిత డీఎస్సీ కోచింగ్ శిక్షణకు దరఖాస్తు చేసుకోండి

### జిల్లా బీసీ సంక్షేమ సాధికారిత అధికారి రమేష్



**పామర్రు మే 9 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ 2025 పరీక్షలకు టెట్ అర్హత సాధించిన బిసి, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఉచిత ఆన్లైన్ కోచింగ్ పొందేందుకు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు మరోమారు స్వీకరిస్తున్నట్లు జిల్లా బీసీ సంక్షేమ సాధికారికత అధికారి జి. రమేష్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, టీటీసీ, కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, టెట్‌లో అర్హత సాధించిన మార్కుల జీరాక్స్ కాపీలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు సహాయ బీసీ సంక్షేమ సాధికారిక అధికారులు గుడివాడ 9440863241, అవనిగడ్డ 6301869360, మచిలీపట్నం 9866256850 నెంబర్లద్వారా సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సహాయ సంక్షేమ అధికారిణి గురువమ్మ పాల్గొన్నారు.

## రేపు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చల్లపల్లి రాజా హైస్కూల్ 1995-96 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం చల్లపల్లి రాజా హైస్కూల్ ప్రాంగణంలో నిర్వ హించనున్నట్లు పూర్వవిద్యార్థులు తెలిపారు. శుక్రవారం హైస్కూల్లో కార్యక్రమ ఏర్పాట్లను పూర్వవిద్యార్థులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా తాము చదువుకున్న పాఠశాలకు వచ్చి గురువులను సత్కరించుకుని ఆనాటి స్మృతులను నెమరువేసుకుని, మిత్రులందరిని కలుసుకునేలా కార్యక్రమ రూపకల్పన చేసినట్లు వివరించారు. 1995-96 టెన్త్ బ్యాచ్ పూర్వవిద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పేరం మదుసూధనరెడ్డి, ఉరిమి మణికాంత్, యడ్ల జగదీష్, యడ్ల శ్రీకాంత్ తదితరులు పర్యవేక్షించారు.

# ఈనెల 13 నుంచి వేకనూరులో ధార్మిక కార్యక్రమాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలో వేకనూరు గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ కృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి 16వరకు ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం అవనిగడ్డ మండల ధర్మచార్యులు అన్నపరెడ్డి కృష్ణ తెలిపారు. శనివారం వేకనూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కరపత్రాలు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమాలలో భాగంగా 13 వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు మహాభారత ఉపన్యాసం సింహాద్రి పద్మ చెబుతారు అని అనంతరము స్థానిక భక్త బృందంచే భజన కార్యక్రమం జరుగుతుంది అన్నారు. అదేవిధంగా 14వ తేదీ బుధవారం ఉదయం 10 గంటలకు మహాభారత ఉపన్యాసం భజన కార్యక్రమం 15వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు భగవద్గీత ఉపన్యాసం భజన కార్యక్రమాలు జరుగుతాయి అని 16వ తారీకు శుక్రవారంఉదయం 9గం సుహాసినిలచే సామూహిక కుమార్చన కార్యక్రమాలు జరుగుతాయని ఈ కార్యక్రమానికి కావలసిన పూజా సామాగ్రి లక్ష్మీ దేవి రూపు కంకనములు పసుపు కుంకుమ తిరుమల తిరుపతి దేవస్థానం వారే అందజేస్తారు అని ధర్మాచార్యులు అన్నపరెడ్డి కృష్ణ తెలిపారు. ప్రతిరోజు వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి విశేషంగా అలంకరిస్తారు అన్నారు కావున భక్తులు నాలుగు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కృష్ణ కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం అవనిగడ్డ మండల ధర్మచార్యులు అన్నపరెడ్డి కృష్ణ మోపిదేవి మండల ధర్మాచార్యులు గరికిపాటి వీరాంజనేయులు విశ్వహిందూ పరిషత్ ప్రాంత సమరసత సహప్రముఖ్ లింగం బసవ శంకర్రావు ఆలయ పూజారి దీవి కృష్ణమా చార్యులు గూండా బత్తిన నగరాయులు తుంగల సాంబయ్య సింహాద్రి శ్రీమన్నారాయణతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



**పెదపారుపూడి మే 9 మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చట్టపరంగా నేరమని ఐసిడిఎస్ సూపర్ వైజర్ అరుణ్ కుమారి పేర్కొన్నారు. శుక్రవారం పెదపారుపూడి మండలం ఈదులమద్దాలి గ్రామంలో పోషకాహార పక్షోత్సవాల కార్యక్రమం అరుణ కుమారి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డ పుట్టిన రెండు సంవత్సరముల వరకు తీసుకొను జాగ్రత్తలు గురించి వివరించడం జరిగినది. అంతేకాక పిల్లలను అంగన్వాడీ కేంద్రమునకు తీసుకువచ్చి ప్రతినెలా ఎత్తు, బరువు తీయించి వారు ఎలా ఉన్నారో వారి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకోవాలని తల్లులకు వివరించారు. తక్కువ బరువు ఉన్న పిల్లలను గమనించి వారిపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, తల్లులకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి కార్యకర్తలు, ఎం.ఎస్.కె.నాగలక్ష్మి, మహిళా పోలీసు పి.నాగలక్ష్మి, ఏఎన్ఎం వాణి, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

# రూ.360 లక్షలతో ఐదు కిలోమీటర్లు రోడ్డు, కల్వర్ట్



### కల్వర్ట్ పరిశీలించిన మండలి వెంకట్రామ్

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని దక్షిణ చిరువోలులంక గ్రామ ప్రధాన రహదారిలో తూము కల్వర్టు నిర్మాణం పనులను శుక్రవారం యువనేత మండలి వెంకట్ రామ్ పరిశీలించారు. ఇటీవల కృష్ణానదికి సంభవించిన భారీ వరదలకు దక్షిణ చిరువోలులంక రోడ్డు కోతకు గురై తీవ్రంగా దెబ్బతింది. యుద్ధప్రాతిపదికన రోడ్డుకు మరమ్మత్తులు జరిపించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ దక్షిణ చిరువోలులంక ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన మూడవ విడత నిధులు రూ.360 లక్షలు నిధులను కూటమి ప్రభుత్వం సహకారంతో మంజూరు చేయించారు. తద్వారా దక్షిణ చిరువోలులంక నుంచి కోడూరు ప్రధాన రహదారి వరకూ ఐదు కిలోమీటర్లు పొడవైన నూతన రోడ్డు నిర్మాణం, తూము కల్వర్ట్ నిర్మాణం చేపట్టారు. ఈ పనుల్లో భాగంగా తూము కల్వర్ట్ నిర్మాణం పూర్తి కాగా యువనాయకులు మండలి వెంకట్రామ్, పంచాయతీ రాజ్ శాఖ ప్రాజెక్టు ఏఈ భరద్వాజ, గ్రామస్థులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొప్పన భాను, నీటి సంఘం అధ్యక్షులు రేపల్లె రవీంద్ర, నాయకులు బచ్చు రాఘవయ్య, పీతా వెంకటేశ్వరరావు, పీతా సుందరరావు, సనకా బసవయ్య, బచ్చు మురళీకృష్ణ, కమ్మిలి గోపాలరావు, సనకా స్వామినాయుడు, కమ్మిలి వెంకటేశ్వరరావు, గోసాల బాల కోటేశ్వరరావు, సనకా దేవల రాజు, బచ్చు మురళీ, కమ్మిలి సాయి భార్గవ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### రోడ్డు ప్రమాద బాధితురాలినీ తన వాహనంలో ఆసుపత్రికి తరలింపు...

### ఆస్పత్రికి వెళ్లి ప్రమాద బాధిత వృద్ధురాలిని పరామర్శించిన ఎమ్మెల్యే రాము





**నందివాడ,మేజర్ న్యూస్:** రోడ్డు ప్రమాద బాధిత వృద్ధురాలిని తన వాహనం ద్వారా ఆసుపత్రికి పంపించి... వేగంగా వైద్య చికిత్సలు అందేలా చర్యలు తీసుకొని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మానవత్వం చాటుకున్నారు. గుడివాడ రూరల్ మండలం బొమ్ములూరులో ద్విచక్ర వాహనం అదుపుతప్పడంతో వాహనంపై ఉన్న నందివాడ మండలం పెద్దలింగాల గ్రామానికి చెందిన అచ్చమ్మ అనే వృద్ధురాలు కింద పడిపోయి, గాయాలతో బాధపడుతుంది. గుడ్లవల్లేరు మండలం విన్నకోటలో ట్రాక్టర్ ప్రమాద బాధితులను పరామర్శించేందుకు అటుగా వెళ్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము... ప్రమాదాన్ని చూసి, గాయపడిన వృద్ధురాలు పరిస్థితిని గమనించి తన వ్యక్తిగత సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో హుటాహుటిన వృద్ధురాలు అచ్చమ్మను ఆయన కారులో గుడివాడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద బాధితురాలికి వేగంగా సహాయం అందేలా ఎమ్మెల్యే రాము ఆసుపత్రి డాక్టర్లకు ఫోన్ చేసి చర్యలు తీసుకున్నారు. విన్నకోట పర్యటన ముగించుకున్న అనంతరం గుడివాడలోని ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న వృద్ధురాలు అచ్చమ్మను ఎమ్మెల్యే రాము పరామర్శించారు.వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితి వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వృద్ధురాలు ప్రాణాలు కాపాడేందుకు ఎమ్మెల్యే రాము చేసిన సహకారానికి అచ్చమ్మ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. అంబులెన్స్ వచ్చేవరకు వేచి ఉంటే కొంత ఆలస్యం అయ్యి అచ్చమ్మ పరిస్థితి మరింత విషయం అయ్యేదని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. అడక్కుండానే సహాయం అందించిన ఎమ్మెల్యేకు అచ్చమ్మ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అచ్చమ్మకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# తీర ప్రాంత భద్రత మరింత పటిష్టపరచండి





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జమ్మూ కాశ్మీర్ పరిధిలోని పహల్గాంలో ఇటీవల జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో ఎక్కడ శాంతిభద్రతలకు విఘాతం వాటిల్లకుండా, ప్రజాజీవనానికి ఆటంకం కలగకుండా ఉండేందుకు రాష్ట్ర డి.జి.పి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. భూభాగాల ద్వారానే కాకుండా జలమార్గం ద్వారా శత్రువులు ఎవరు జిల్లాలోకి ప్రవేశింపకుండా సముద్రతీరం వెంబడి భద్రతా చర్యలను మరింత పటిష్టం చేశారు. అందులో భాగంగా శుక్రవారం జిల్లా ఎస్పీ ఆర్. గంగాధరరావు,గిలకలదిండి సముద్ర తీర ప్రాంతాన్ని సందర్శించి, గిలకలదిండి న్యూ ఫిషింగ్ హార్బర్ నుండి పడవ ద్వారా మెరైన్ పోలీసులతో కలిసి మొగ వరకు వెళ్లి అక్కడి రక్షణా పరిస్థితులను పరిశీలించారు. అనంతరం మెరైన్ పోలీస్ స్టేషన్ పరిశీలించి, అక్కడ ఎన్ని బోట్‌లు ఉన్నది, వాటి పనితీరు, ఎంతమంది సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నది ఎస్సై బోస్‌ని అడిగి తెలుసుకున్నారు. ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూఆపరేషన్ సింధూర్ విజయవంతమైన నేపథ్యంలో భారత భూభాగంలోనికి శత్రువులు చొచ్చుకురాగలిగే ప్రదేశాలన్నిటిలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కృష్ణాజిల్లా పరిధిలో సముద్రతీర ప్రాంతాలైన గిలకలదిండి,వర్లగొంది తిప్ప, పోలాటితిప్ప పరిసర ప్రాంతాల్లో నిరంతరం డ్రోన్ కెమెరాలతో ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నామన్నారు. అనుమానిత వ్యక్తులు యొక్క కదలికలు గుర్తిస్తే వారిని ఎదుర్కొనేందుకు వీలుగా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. సముద్ర తీర ప్రాంతాల్లో ఉన్న గ్రామాలను పోలీసు అధికారులు తరచు విజిట్ చేస్తూ,నిఘ వ్యవస్థను, సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని తెలిపారు.

# గుడ్లవల్లేరులో భారీవర్షం, జలమయమైన రోడ్లు







**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** శుక్రవారం కురిసిన భారీ వర్షానికి గుడ్లవల్లేరులో రోడ్లన్నీ జలమయమైనాయి. ప్రధాన వీధులు, కాలనీలలో డ్రైనేజీలు ముందుకు పారక రోడ్లపై భారీగా వర్షపు నీరు నిలచిపోవడంతో ప్రజలు, ద్విచక్ర వాహనదారులు పలు యిబ్బందులకు గురయ్యారు. వార్పు రోడ్, ప్రధాన వైశ్య బజారు, వ్యాపార దుకాణ సముదాయాల వద్ద వర్షపునీరు నిలచిపోయింది. అలాగే కాలనీలలో అంతర్గత మురుగు కాలువలు లేకపోవడంతో సిమెంట్ రోడ్లపై వర్షపునీరు, మురుగునీరు కలసి ప్రవహించింది. రైల్వేస్టేషన్ వద్ద నుండి పంచాయతీ కార్యాలయం ప్రక్కగా ఎన్టీఆర్, ఇందిరాకాలనీల ప్రక్కగా ప్రవహించే ప్రధాన మురుగు కాలువ మేటవేసి ఉండడంతో వర్షపు నీరు, మురుగు నీరు ముందుకు పారని దుస్థితి.

# సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

## ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మె ల్యే యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం (హనుమాన్ జంక్షన్), మే 9, మేజర్ న్యూస్ :** క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు గన్నవరం నియోజకవర్గంలో ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. మండల కేంద్రమైన బాపులపాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం సాయంత్రం ప్రత్యేక గ్రామసభ నిర్వహించి ప్రజల సమస్యలపై ఫిర్యాదులు, అర్జీలు, దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు సామాజిక, వ్యక్తిగత సమస్యలను వెంకట్రావ్‌కు ప్రజలు విన్నవించగా నిర్దిష్ట గడువులోగా వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను అయన ఆదేశించారు. ఎం.ఎన్.కే రహదారి నుంచి రంగయ్య అప్పారావుపేట గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి పునః నిర్మాణ పనులు గత డిసెంబర్లో ప్రారంభించగా మార్చి నెలాఖరులోగా పూర్తి కావలసి ఉండగా పనులు నత్తనడకన సాగుతున్నాయని సంబంధిత కాంట్రాక్టర్ బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్నారంటూ స్థానికుల ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. అదే విధంగా ఇదే గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మించి 25 సంవత్సరాలు దాటినప్పటికీ ఆ భవనం నిరుపయోగంగా మారిందని దానిలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. ఐదు గ్రామాల ముంపుకు కారణమవుతున్న చేపల చెరువు తవ్వకాన్ని నిలిపివేయాలని కోరారు. బాపులపాడులోని వేంకటేశ్వరస్వామి ఆలయం పక్కనే 100 మీటర్ల సీసీ రోడ్ నిర్మాణం కోసం స్థానికులు విజ్ఞప్తి చేయగా తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై యార్లగడ్డకు అర్జీలు అందించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ ప్రజల వద్దకే వచ్చి వారి సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి పరంగా గన్నవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలబెడతానని పునరుద్ఘాటించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇందులో భాగంగా గన్నవరం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నామని మరో రెండేళ్లలో మలవల్లి పారిశ్రామికవాడలో పూర్తిస్థాయిలో పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని భరోసా ఇచ్చారు. మల్లవల్లి గేమ్ చెంజర్ కానుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. గన్నవరం దశ, దిశ మారుస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధి పరంగా బాపులపాడు రూపురేఖలు మారిపోతాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసాం. బాపులపాడు మండలంలో అన్యాక్రాంతం అయిన ప్రభుత్వ భూములన్నీ పార్టీలకు అతీతంగా స్వాధీనం చేసుకోండి. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై వారం లో నివేదిక ఇవ్వండి. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం నేరుగా తన కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ముందుగా బాపులపాడు ఎస్సి కాలనీలో, ఇందిరానగర్ లోను నూతనంగా నిర్మించిన సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే యార్లగడ్డ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డివో బాలసుబ్రమణ్యం, గన్నవరం డిఎస్పీ చలసాని శ్రీనివాసరావు, తహసీల్దార్ రామకృష్ణ, జనసేన నియోజకవర్గ కన్వీనర్ చలమలశెట్టి రమేష్ బాబు, మాజీ జెడ్పిటిసి సుంకర సుభాష్ చంద్రబోస్, టిడిపి నాయకులు ఆళ్ల గోపాలకృష్ణ, చిరుమామిళ్ల సూర్యం, దయాల రాజేశ్వరరావు, పుట్టా సురేష్, గూడవల్లి నరసయ్య, ముల్పూరి సాయికళ్యాణి, వేములపల్లి శ్రీనివాసరావు, దుట్టా శివన్నారాయణ, గుండపనేని ఉమప్రసాద్, వేగిరెడ్డి పాపారావు, చిన్నాల చిన్నా, అట్లూరి శ్రీను, గార్లపాటి రాజేశ్వరరావు, మొవ్వ వెంకటేశ్వరరావు, తదితర టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## డ్రోన్ కెమెరాలతో ఆకతాయిలాటకట్టిస్తున్న పోలీస్



**నందివాడ, మేజర్ న్యూస్:** నూతన అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎప్పటికప్పుడు అందుపుచ్చుకొని, స్మార్ట్ పోలీసు విధానంతో కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం ముందుకు సాగుతుంది. కృష్ణాజిల్లావ్యాప్తంగా డ్రోన్ కెమెరాల నిఘాను మరింత పటిష్టం చేసి అసాంఘిక కార్యకలాపాలను ఎక్కడికక్కడ నిలువరిస్తున్నారు. జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ నియంత్రణ, బహిరంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఉత్సవాలు, వేడుకలు కార్యక్రమం ఏదైనా డ్రోన్ కెమెరాల నిఘా నీడలో నిశితంగా పరిశీలిస్తూ, శాంతిభద్రతలకు విఘాతం వాటిల్లకుండా చూస్తున్నారు. అంతేకాక ఎక్కడికక్కడ ఆకతాయిల ఆటలకు కళ్లెం వేస్తూ, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించిన, జూద కార్యకలాపాలు నిర్వహించిన డేగ కన్నుతో చూస్తూ, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. నందివాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని నూతులపాడు గ్రామ శివారులో పేకాట నిర్వహిస్తున్నారని డ్రోన్ కెమెరా పరిశీలనలో గుర్తించి, నందివాడ ఎస్సై శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిబ్బంది మెరుపు దాడి చేసి పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోనికి తీసుకొని, వారి వద్ద నుండి 2700/-రూపాయల నగదు స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశారు.

## నేడు యార్లగడ్డలో సూర్యఘర్ అవగాహనా కార్యక్రమం

### పైలట్ గ్రామంగా యార్లగడ్డ ఎంపిక

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంపై అవగాహనా సదస్సు, సింగిల్ విండో కార్యక్రమం చల్లపల్లి మండలం యార్లగడ్డలో శనివారం ఉదయం గంటలకు జరుగుతుందని విద్యుత్ శాఖ ఉయ్యూరు ఈఈ డి.కృష్ణానాయక్ తెలిపారు. సూర్యఘర్ పథకం అమలుకోసం చల్లపల్లి మండలం యార్లగడ్డ గ్రామాన్ని పైలట్ గ్రామంగా జిల్లా కలెక్టర్ ఎంపికచేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి కృష్ణాజిల్లా కలెక్టర్ డికె. బాలాజీ ముఖ్య అతిధిగా పాల్గొననున్నట్లు తెలిపారు. సూర్యఘర్ పథకంపై అవగాహన, వినియోగదారుల నుంచీ నూతన దరఖాస్తుల నమోదు ప్రక్రియ, వెండార్ ఎంపిక, బ్యాంకు ఋణాల దరఖాస్తుల స్వీకరణ, సర్టిఫికెట్ సమస్యల పరిష్కారం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కృష్ణానాయక్ వివరించారు.

## మంచి పరిపాలనతో ముందుకు వెళుతున్నాం..



**నందిగామ, మే 9, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పాత బస్టాండ్ బాబు జగ్జీవన్ రామ్ బిల్డింగ్‌లో శుక్రవారం నందిగామ మున్సిపల్ అత్యవసర సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, కమిషనర్ రమణ బాబు, కౌన్సిలర్లతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ అభివృద్ధికి అర్థం ప్రగతికి సోపానం నందిగామ మున్సిపల్ పాలకవర్గం.వేసవి దృష్ట్యా త్రాగునీటిపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించం, ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను క్రమబద్ధీకరించుకుంటూ ముందుకు వెళుతున్నాము. క్షేత్రస్థాయిలో పారదర్శకతతో పనిచేస్తున్నాం ఎక్కడ కూడా రాజీ పడకుండా పార్టీలకు అతీతంగా సుపరిపాలన అందిస్తున్నాం. ఎన్డీఏ పాలనలో నందిగామ పట్టణ అభివృద్ధిని కాంక్షిస్తూ శక్తి వంచన లేకుండా పనిచేయటానికి నందిగామ మున్సిపల్ పాలకవర్గం ఎప్పుడు ముందుంటుందని తంగిరాల సౌమ్య తెలియజేశారు.

## నగరంలోని ట్రాఫిక్ సమస్యలపై సమీక్ష

### విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ధ్యాన చంద్ర శుక్రవారం ఉదయం ప్రధాన కార్యాలయంలో ట్రాఫిక్ సమస్యలపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ట్రాఫిక్ పోలీసు అధికారులు, పట్టణ ప్రణాళిక శాఖ ప్రతినిధులు పాల్గొన్నారు. ట్రాఫిక్ సమస్యలు, రహదారి కిక్కిరిసిన ప్రాంతాలు, అవరోధాలపై చర్చించారు. నగరంలో ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపర్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ (ఏడీసీపీ) ప్రసన్న కుమార్, సీఐ ఉమా మహేశ్వరరావు, సీఐ సత్య రమేష్, వీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, డీసీపీ చంద్ర బోస్, ఏసీపీ మోహన్ బాబు పాల్గొన్నారు.

# దాయాదుల దాడులను సహించేది లేదు

## జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ గద్దె అనురాధ



**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** భారతదేశం శాంతియుత దేశమని, అలా అని పాక్ చేసే దాడులను సహించేది లేదని, పాకిస్తాన్ దాడుల నియంత్రణ కోసమే ఎదురు దాడికి దిగడం జరిగిందని జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సనల్ గద్దె అనురాధ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం బెంజ్ సర్కిల్ రిలీయన్స్ ట్రెండ్స్ మార్ట్ వద్ద నుంచి లారీ ఓనర్స్ అసోసియేషన్, లయోలా వాకార్స్, అమరావతి రన్నర్స్ వారి ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించి శాంతి ర్యాలీలో జరిగింది. ఈ ర్యాలీలో జిల్లా పరిషత్ మాజీ ఛైర్ పర్సన్ గద్దె అనురాధ, గద్దె క్రాంతి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ మతతత్వాలు రెచ్చగొట్టే వారికి బుద్ధి చెప్పేందుకు భారతీయులంతా ఏకం కావాలి అని పిలుపునిచ్చారు. కులాలు వేరైనా, మతాలు వేరైనా తామంతా భారతీయులమన్నారు. భారత సైన్యం చాలా ప్రతిష్టమైనది. నరేంద్ర మోడీ సూచనలతో భారత సైనికులు పాకిస్తాన్ కి బుద్ధి చెప్పడంతో పాటు వారి దాడులను కూడా వెంటనే నియంత్రిస్తున్నారు. ఇటువంటి సందర్భంలో దేశ ప్రజలంతా నరేంద్ర మోడీకి అండగా నిలవాలని అన్నారు. టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ దేశ రక్షణ కోసం భారత జవానులు ప్రాణాలు ప్రణంగా పెట్టి చేస్తున్న పోరాటం గొప్పదన్నారు. దేశానికి వెన్నుముక రైతు అయితే గుండె జవాన్ అన్నారు. భారతదేశానికి గొప్ప మిసైల్ నరేంద్ర మోడీ అన్నారు. పాకిస్తాన్ లాంటి 100 పాకిస్తాన్ లు వచ్చినా ఒంటి చేత్తో ఎదుర్కొనే శక్తి భారత్ ఆర్మీకి ఉందన్నారు. పాకిస్తాన్ దాడుల్లో దేశం కోసం ఆంధ్రప్రదేశ్ సత్య సాయి జిల్లా, గోరంట్ల మండలానికి చెందిన సైనికుడు మురళి నాయక్ ప్రాణాలు ఇవ్వడం జరిగింది. ఆయన కుటుంబానికి యావత్ దేశంలో అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు అప్రమత్తం చేసి మాక్ డ్రిల్ ఏర్పాటు చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నారన్నారు.

# కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్



**వీరులపాడు, మే 9, మేజర్ న్యూస్:** మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది ప్రతిభ గల క్రీడాకారులు వున్నారు. వారిని వెలుగులోకి తీసుకువచ్చి క్రీడావకాశాలు పెంపొందించేందుకు కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయటం జరిగిందని వీరుల పాడు మండల పార్టీ అధ్యక్షుడు కొంద్రగుంట శ్రీనివాసరావు తెలిపారు. వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం జమ్మవరం గ్రామంలో జిల్లా పరిషత్ స్కూల్ గ్రౌండ్‌లో ప్రారంభమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వీరులపాడు మండలం అధ్యక్షుడు కొంద్రగుంట శ్రీనివాసరావు ఈ టోర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం కొంద్రగుంట శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామాల పరిపూర్ణ వికాసం ప్రతిష్టాత్మకంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) నిర్వహిస్తున్న"వికసిత్ పంచాయతీ" కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వారి పర్యవేక్షణలో నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య సహకారంతో ఈ క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మే 9,10,11 వ తేదీల్లో జరిగే లీగ్ మ్యాచుల్లో తలపడేందుకు 20 జట్లు తలపడనున్నట్లు తెలిపారు.. లీగ్ మ్యాచుల అనంతరం సెమీఫైనల్ ఫైనల్ మ్యాచ్ కూడా జరుగుతాయని. విజేతలకు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య టోర్నమెంట్ కప్ తో పాటు నగదు బహుమతులు అందజేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పంచాయతీ ఛాంపియన్స్ యర్రంరెడ్డి ప్రదీప్ కుమార్, కట్ట సునీల్, సింగి సురేష్, కొప్పుల రాము, ఆవుల దొడ్డి హనుమంతరావు, కారం శ్రీనివాసరావు లతో పాటు జమ్మవరం, బోడవాడ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# కాశీనాధుని త్యాగాలు, దాతృత్వం నేటి తరానికి ఆదర్శం





**పామర్రు మే 9 మేజర్ న్యూస్ :** ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు త్యాగం, దాతృత్వం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు మండలం ఎలకుర్రు గ్రామములో గురువారం రాత్రి వివిధ రంగములలోని ప్రముఖులకు విశ్వదాత కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విశ్వదాత అవార్డులు -2025 కార్యక్రమం జరిగింది. ప్రతి సంవత్సరం వలెనే ఈ ఏడాది కూడా అవార్డుల ప్రధానోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఎంఎల్ఏ కుమార్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గాంధీ మహాత్ముడు రెండు పర్యాయాలు ఎలకుర్రు గ్రామాన్ని సంధర్శించారన్నారు. గాంధీజీ అడుగు జాడల్లో నడిచి వివిధ స్వాతంత్ర్య ఉద్యమాల్లో పాల్గొన్న కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు జైలుకెళ్ళారని, వారి వంశీయులు అటువంటి మహనీయుని స్మరిస్తూ వివిధ కార్యక్రమాలు చేపట్టడం ముదావహమని పేర్కొన్నారు. కృష్ణా విశ్వ విద్యాలయ ఉప కులపతి ఆచార్య కూన రాంజీ మాట్లాడుతూ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు ధాతృత్వమునకు మెచ్చి గాంధీ మహాత్ముడు విశ్వదాత అని బిరుదు నిచ్చారన్నారు. స్వాతంత్ర్య ఉద్యమానికి ఆనాడు ఆంధ్ర పత్రిక ద్వారా అక్షరాయుధాలు అందించారన్నారు. అదే బాటలో వారి మనుమలు నాగేశ్వరరావు మానసిక దివ్యాంగులకు పాఠశాలను నిర్వహిస్తున్నారన్నారు. అప్పట్లో ఆ నాగేశ్వరరావు పంతులు ఎస్ సి కాలనీ నిర్మిస్తే వారి మనుమడు నాగేశ్వరరావు ఎస్టీ కాలనీ నిర్మించారన్నారు. విద్యా, వైద్య రంగములలోనే కాకుండా రైతులకు, దివ్యాంగులకు కె.డి.బి ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నారన్నారు. విశ్వదాత కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షులు కాశీనాధుని నాగేశ్వరరావు అధ్యక్షతన అవార్డుల ప్రధానోత్సవం అత్యంత కనుల పండుగ జరిగింది. కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత పెనుగొండ లక్ష్మినారాయణ(గుంటూరు), విశాఖపట్నం ఆంధ్రప్రభ బ్యూరో చీఫ్ గంట్ల శ్రీను బాబు, ప్రసారభారతి ప్రతినిధి ముదిగొండ రవి శంకర్ (గుంటూరు), ప్రముఖ కూచిపూడి నాట్యాచారుడు వేదాంతం పార్థసారథి(విజయవాడ), ఉత్తమ ఉపాధ్యాయులు, కూచిపూడి కళాకారిణి శివలెంక ఉషా కిరణ్ (మచిలీపట్నం)లకు విశ్వదాత అవార్డులను ఎమ్మెల్యే కుమార్ రాజా, ఫౌండేషన్ అధ్యక్షులు కాశీనాధుని నాగేశ్వరరావు చేతుల మీదుగా అందజేసారు. విశ్వదాత అవార్డు గ్రహీతలను ఎంఎల్ఏ కుమార్ రాజా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి జాతీయ అవార్డు గ్రహీత ముదిగొండ శాస్త్రి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ సందర్భంగా కెడిబి దివ్యాంగుల పాఠశాల, శ్యామల ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నాట్య ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన దివ్యాంగుల పాఠశాల విద్యార్థులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా ప్రత్యేకంగా అభినందించారు.



## 5వ నేషనల్ కేనోయ్ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం సాధించిన వర్షితను అభినందించిన ఎంపీ చిన్ని

**విజయవాడ, మేజర్ న్యూస్ :** భోపాల్ లో లోయర్ లేక్ వేదికగా ఏప్రిల్ 24 నుండి ఏప్రిల్ 28 వరకు నిర్వహించిన 35వ నేషనల్ కెనోయ్ స్ప్రింట్ ఛాంపియన్షిప్‌లో క్యాంసం పతకాన్ని సాధించిన అథ్లెట్ గొలుగూరి వర్షితను విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అభినందించారు. గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అథ్లెట్ గొలుగూరి వర్షిత తన తండ్రి రాజేష్ రెడ్డితో కలిసి ఎంపి కేశినేని శివనాథ్‌ను మర్యాద పూర్వకంగా శుక్రవారం కలవటం జరిగింది. ఈ సందర్భంగా వర్షితను ఎంపి కేశినేని శివనాథ్ శాలువాతో సత్కరించారు. తను సబ్ జూనియర్ కే4 500 మీటర్ల విభాగంలో ఒడిషా జట్టుకు ప్రాతినిధ్యం వహించి తృతీయ స్థానం సాధించినట్లు ఎంపి కేశినేని శివనాథ్ కు వర్షిత తెలియజేసింది. పటమటలోని ఎన్.ఎస్.ఎం పబ్లిక్ స్కూల్ లో ఎనిమిదో తరగతి చదువుతోన్న వర్షిత చదువుల్లో, అథ్లెట్ గా రాణించి భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలని ఎంపి కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పి.నాగేశ్వరరావు, విజయ కృష్ణ సూపర్ బజార్ చైర్మన్ వెలగ సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన పేర్ని, కైలే



**పమిడిముక్కల మే 9 మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మంటాడ గ్రామంలో గల వి కన్వెన్షన్‌లో జరిగిన వైసిపి నాయకులు కోడిబోయిన కోటేశ్వరరావు కుమార్తె పెళ్లి వేడుకలలో కృష్ణాజిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేర్ని నాని, పామర్రు మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను పేర్ని, కైలే లు ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ శాఖ డీఎస్సీ కోచింగ్

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** బీసీ స్టడీ సర్కిల్ ద్వారా డీఎస్సీ అభ్యర్థులందరికీ ఆన్‌లైన్, ఆఫ్ లైన్ ద్వారా ఉచిత కోచింగ్ అందిస్తున్నట్లు బిసి వెల్ఫేర్ సహాయ సంక్షేమ అధికారి గురవమ్మ తెలిపారు. డీఎస్సీ ద్వారా అత్యధిక ఉపాధ్యాయ పోస్టులను బీసీ అభ్యర్థులు సాధించాలన్న లక్ష్యంతో బీసీ సంక్షేమ శాఖ ఉచిత కోచింగ్ ప్రారంభించిందని, డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందిస్తామని, తాజాగా ఆఫ్‌లైన్‌గా కోచింగ్ పొందలేని గృహిణులు, సుదూర ప్రాంతవాసులు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో చిన్న ఉద్యోగాలు చేసేవారు, ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారి కోసం ఆన్‌లైన్ కోచింగ్ ప్రారంభించినట్లు తెలిపారు. గుడ్లవల్లేరు మండలంలో టెట్ పాసై, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరికీ ఉచిత కోచింగ్ అందిస్తామని, వివరాలకు ఫోన్ నెం.94408 63241 సంప్రదించాలని బిసి సహాయ సంక్షేమ అధికారిణి ప్రకటించారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999